మీకోసం

కూకట్‌పల్లి జలమండలి అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జల మండలి పరిధిలో తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఏమున్నా సంబంధిత సెక్షన్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్, జనరల్ మేనేజర్లను నేరుగా లేదా ఫోన్‌లో కూడా సంప్రదించొచ్చు.

- అంబటి ప్రభాకరరావు, జనరల్ మేనేజర్, కూకట్‌పల్లి జలమండలి - 9989991064
- సబ్ డివిజన్-కూకట్‌పల్లి డీజీఎం తమ్మినేని నాగప్రియ - 9989996001
- కూకట్‌పల్లి మేనేజర్ మహ్మద్ అమీరుద్దీన్ - 9989991117
- భాగ్యనగర్ మేనేజర్ సీహెచ్ ప్రశాంతి - 9154866649
- వివేకానందనగర్ మేనేజర్ ఆర్.ప్రియాంక - 9154866653
- యల్లమ్మబండ మేనేజర్ కె.జాన్సీ - 9154866654
- సబ్ డివిజన్.. భరత్‌నగర్ డీజీఎం దువ్వూరి శిరీష - 7337349723
- మూసాపేట్ మేనేజర్ ఎస్.సలోమి - 7331185774
- భరత్‌నగర్ మేనేజర్ దువ్వూరి శిరీష - 7337349723
- మోతీనగర్ మేనేజర్ ఎస్.విలియం ప్రకాష్ - 9154866652
- గాయత్రినగర్ మేనేజర్ పారాస అన్వేత్ కుమార్ - 8790011922
- సబ్ డివిజన్.. కేపీహెచ్‌బీ డీజీఎం ఎండీ షంషేర్ - 9989992496
- బాలానగర్ మేనేజర్ రౌత్ అనిల్ కుమార్ - 9154866650
- కేపీహెచ్‌బీ మేనేజర్ పి.శ్రీకాంత్‌రెడ్డి - 9154297408
- బాలాజీనగర్ మేనేజర్ ఎం.వైష్ణవి - 9154866651
- హస్మత్‌పేట్ మేనేజర్ టి.తేజశ్వి - 9154297401

నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి ఉంటుంది. జీహెచ్ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమలు, వీధి దీపాలు ఇతరత్రా సమస్యలు ఏమున్నా జడ్సీ, డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి సమాధానం కోరవచ్చు. సర్కిళ్ల పరిధిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోతే వాటి గురించి జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయొచ్చు.

నిత్యాన్నదానం అభినందనీయం


అయ్యప్ప భక్తులకు భిక్ష వడ్డిస్తున్న గురుస్వామి, కార్పొరేటర్ సతీష్‌గౌడ్

ఫతేనగర్, నవంబర్ 17(ఆంధ్రజ్యోతి): అయ్యప్ప భక్తులకు నిత్యాన్నదానం(భిక్షను) ఏర్పాటు చేయడం అభినందనీయమని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ గురుస్వామి అన్నారు. ధర్మశాస్త్ర అయ్యప్ప మండల దీక్ష ప్రారంభం సందర్భంగా ఫతేనగర్ శివాలయంలో అయ్యప్ప సేవా సమితి ఏర్పాటు చేసిన నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఫతేనగర్ శివాలయం కమిటీ చైర్మన్ నర్సింగ్‌రావు ముదిరాజ్, గురుస్వాములు శేఖర్‌గౌడ్, నరేందర్‌గౌడ్,విజయ్, మూర్తి, సత్యనారాయణ, మధు సుదేశ్ హరీష్ పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు సభ్యుడికి సన్మానం


కృష్ణమూర్తి యాదవ్‌ను సన్మానిస్తున్న తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.రమేష్, ఉద్యోగులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): టీటీడీ బోర్డు సభ్యుడిగా నియామకమైన మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి యాదవ్‌ను లిబర్టీలోని టీటీడీ దేవస్థానంలో ఆదివారం తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.మార్త రమేష్ సన్మానించారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ్ మహాసభ నాయకులు ఎం.గోపాల్‌యాదవ్, బి.కృష్ణయాదవ్, జూలూరి గౌరీశంకర్, హనుమాన్ కేసరిగౌడ్, ఎం.వి.ఎస్.నికేతన్‌కుమార్ యాదవ్, నోబుల్ సురేష్‌యాదవ్, వెంకట్‌యాదవ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

హైదర్‌నగర్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కేపీహెచ్‌బీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్ చందానాయక్ నగర్ తండాకు చెందిన ఎండ అప్పారావు(25) హఫీజ్‌పేట్‌లోని కోకోకోలా గోడౌన్‌లో పనిచేస్తున్నాడు. ఈక్రమంలో ఇంటి నుంచి ఈనెల 16న ఉదయం 9.30కు పనికి వెళ్లి ఆదివారం తెల్లవారు జామున ఇంటికి వచ్చే క్రమంలో కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ ఇందూఫార్చ్యూన్ దాటిన తర్వాత ఫుట్‌పాత్‌పై ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టాడు. సమాచారం అందుకున్న మృతిడి సోదరుడు ఎండ ప్రదీప్ సంఘటనా స్థలానికి చేరుకొని చూడగా అప్పటికే తల, ఛాతిపైతీవ్ర గాయాలై తీవ్ర రక్తస్రావమై మృతి చెందినట్లు గుర్తించాడు. మృతిడి సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సెలూన్‌లో యువకుడి ఆత్మహత్య

బంజారాహిల్స్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సెలూన్‌లో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఏపీలోని కర్నూల్‌కు చెందిన సురేష్ కృష్ణానగర్‌లోని ఓ హెయిర్ కటింగ్ షాపులో ఏడాది పాటు పనిచేసి మానేశాడు. ఈ నెల 16న మరోసారి సెలూన్‌కు వచ్చి యజమానిని కలిసి పనిచేస్తానని అడగడంతో ఒప్పుకున్నాడు. ఆ రాత్రి సురేష్ షాపులోనే పడుకున్నాడు. ఆదివారం ఉదయం యజమాని వచ్చి షట్టర్ కొట్టగా స్పందించలేదు. దీంతో షట్టర్ లేపి చూడగా ఫ్యాన్‌కు ఉరేసుకొని కనిపించాడు. యజమాని ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిరుపయోగంగా కమ్యూనిటీ హాళ్లు

- నిధులు లేక నిలిచిపోయిన నిర్మాణం
- చీకటి పడితే మందుబాబుల అడ్డాలుగా..
- కమ్యూనిటీ హాళ్లను వినియోగంలోని తీసుకురావాలని స్థానికుల విజ్ఞప్తి


నిధులు లేక పనులు ఆగిపోయిన శోభనా కాలనీ అక్షయ్‌ఎన్‌క్లేవ్ కమ్యూనిటీ హాల్




ఫతేనగర్ శివశంకర్‌నగర్ కమ్యూనిటీ హాల్, పగిలిన కిటికీ

ఫతేనగర్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్‌లో ఉన్న కమ్యూనిటీ హాళ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. కొన్ని నిర్మాణం చివరి దశలోనే ఆగిపోతే మరి కొన్ని ప్రాంతాల్లోని కమ్యూనిటీ హాళ్లు స్థానిక నేతల కబ్జాలలో ఉన్నాయి. దీంతో స్థానికులు గొడవలెందుకని లక్షలాది రూపాయలు వెచ్చించి ఫంక్షన్ హాళ్లు, బంక్వెట్ హాళ్ల వైపు మొగ్గు చూపుతున్నారు.

నిరుపయోగంగా కమ్యూనిటీ హాల్

ఫతేనగర్ డివిజన్ శివశంకర్‌నగర్‌లో రూ. 10 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ నిరుపయోగంగా మారింది. కమ్యూనిటీ హాల్‌కు ఉన్న కిటికీలు పూర్తిగా పగిలిపోయింది. పక్కనే కల్లు కాంపౌండ్ ఉండడంతో కొందరు కల్లు, మద్యం బాటిల్లు తెచ్చుకొని కమ్యూనిటీ హాల్ షెడ్డుకిందనే పారేస్తున్నారు

రెండేళ్లుగా పూర్తికానీ కమ్యూనిటీ హాల్ పనులు

ఫతేనగర్ శోభనా కాలనీ అక్షయ్‌ఎన్‌క్లేవ్‌లో నిర్మాణం చివరి దశలో ఉన్న కమ్యూనిటీ హాల్ నిధు లు లేక ఆగిపోవడంపై అక్షయ్ ఎన్‌క్లేవ్ పరిశ్రమల సంక్షేమ సంఘం సభ్యులు తమ అసహనం వ్యక్తం చేస్తున్నారు. పొద్దంతా కంపెనీలు నడుపుకొని ఇళ్లకు వెళ్తే కొందరు స్థానికేతరులు గంజాయి, మద్యం, బీఆర్ బిర్యానీలు తెచ్చుకొని కమ్యూనిటీ హాల్‌లో తిని, తాగి అక్కడే పారేసి వెళ్తున్నారని కమిటీ సభ్యులు చెబుతున్నారు. అధికారులు స్పందించి నిధులు లేక ఆగిపోయిన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

కమ్యూనిటీ హాళ్లను నిర్లక్ష్యం చేయొద్దు



పేద ప్రజలు పెద్ద పెద్ద ఫంక్షన్ హాళ్లలో చేసుకోలేరు కాబట్టి వారు కమ్యూనిటీ హాళ్లను ఉపయోగించుకుంటారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి.

- కంచనపల్లి దాసు, మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఫతేనగర్

కమ్యూనిటీహాల్ ప్రారంభం

హైదర్‌నగర్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధి ఉజ్జయిని మహంకాళి నగర్‌లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను ఆదివారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కమ్యూనిటీ హాల్‌లో ఫంక్షన్లు, సమావేశాలు నిర్వహించుకోవడానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, సీహెచ్ అశోక్, సిరిగిరి రాము, వెంకట్, ఎనుగంటి శ్రీనివాస్, ఆర్‌వీ రమణ, కె.పాండు, సైదులు, కె.చంద్రయ్య పాల్గొన్నారు.


కమ్యూనిటీ ప్రారంభోత్సవంలో కొబ్బరికాయ కొడుతున్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.25, వంకాయ రూ.55, బెండకాయ రూ.40, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.53, కాకరకాయ రూ.23, బీరకాయ రూ.38, క్యాబేజీ రూ.28, బీన్స్ రూ.50, క్యారెట్ రూ.65, గోబి పువ్వు రూ.23, దొండకాయ రూ.28, చిక్కుడు కాయ రూ.65, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.55, క్యాప్సికం రూ.65, ఆలుగడ్డ రూ.38, కీర రూ.17, దోసకాయ రూ.35, సొరకాయ రూ.25, పొట్లకాయ రూ.20, కంద రూ.55, ఉల్లిపొరక రూ.45, ఉల్లిగడ్డ రూ.40, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.37, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.40, నిమ్మకాయలు రూ.50-60, మునగ కాయలు రూ.14-16, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.380, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.80, కరివేపాకు రూ.70, పర్వల్ రూ.45, పల్లికాయ రూ.70, లోబా రూ.45, ఆ కాకరకాయ రూ.100. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హైదర్‌నగర్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ ఆల్విన్‌కాలనీ సెక్షన్ పరిధిలో ఫీడర్ల మరమ్మతుల నేపథ్యంలో సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు విజ్ఞానపురి కాలనీ, ప్రశాంత్‌నగర్, సాయిబాబా నగర్, మైత్రీనగర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

ఉత్సాహంగా కార్తీక వనభోజనం


కార్యక్రమంలో పాల్గొన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ


బ్యాంక్ కాలనీలో జరిగిన కాపు సంఘం కార్తీక వనభోజనంలో పాల్గొన్న జనసేన నేత ప్రేమకుమార్


కామాక్షి బ్రాహ్మణ వనభోజన కార్యక్రమంలో అతిథులు

అల్లాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ డివిజన్ మోతీనగర్‌లో ఆదివారం జరిగిన 'సమైక్య కమ్మ సంఘం' కార్తీక వనభోజన 21వ వార్షికోత్సవం, ఆత్మీయ కలయిక కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సుమారు రెండు వేల మంది తమ కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకొన్న ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, అతిథులుగా మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్, నాగళ్ల నరసింహరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కమ్మ సామాజిక వర్గం సమాజ హితార్థం ఎల్లవేళల కృషి చేస్తోందన్నారు, నేడు ఇంత మంది కుటుంబీకులు ఒకే వేదికన ఉత్సవం చేసుకోవడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో 'సమైక్య కమ్మ సంఘం' అధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి అడుసుమిల్లి వెంకటేశ్వర రావు, లాయర్ రాజా సత్య కుమార్, బుల్లయ్య, కుటుంబరావు, బాపయ్య చౌదరి, రత్నాకర్ పాల్గొన్నారు.

- అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, మోతీనగర్, బ్యాంక్ కాలనీలో ఆదివారం కాపు, తెలగ, బలిజ, ఒంటరి, మున్నూరు, తూర్పు సామాజిక వర్గాల ఆత్మీయ కలయిక కార్యక్రమం జరిగింది. కార్తీక మాసం సందర్భంగా 'శ్రీ కృష్ణ దేవరాయ కాపు సంక్షేమ సంఘం' ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ వార్షికోత్సవం, ఆత్మీయ కలయిక పేరుతో జరిగిన ఈకార్యక్రమానికి ఆయా కుటుంబాల నుంచి అనూహ్య స్పందన లభించింది. సుమారు 700 మంది అహూతులు పాల్గొన్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నేత ముమ్మారెడ్డి ప్రేమకుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడిన ప్రేమకుమార్.. కార్తీక వనభోజనాలు ఓ మంచి సంస్కృతి అని, సామాజిక వర్గాల ఐక్యత సమాజానికి మేలు చేసేవి తప్ప మరొటి కాదన్నారు. ఇంత మంది ఒక్కచోట ఒకే కుటుంబంలా వేడుక చేసుకోవడం సంతోషకరమన్నారు. కార్యమంలో 'శ్రీ కృష్ణ దేవరాయ కాపు సంక్షేమ సంఘం' అధ్యక్షుడు మేడిచర్ల రుద్రయ్య, ఉపాధ్యక్షుడు రావూరి శ్రీనివాస్ రావు, కార్యదర్శి మండెల శ్రీనివాస్ రావు, కోశాధికారి కరింశెట్టి రామాంజనేయులు, పద్మారావు పాల్గొన్నారు.

వైభవంగా వన సమారాధన

హైదర్‌నగర్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదిత్యానగర్‌లో చతుర్థ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తలు డా.ముదిగొండ శివప్రసాద్, డా.ఎస్.అనంతలక్ష్మీ హాజరై కార్తీక మాస విశిష్టతతో పాటు హిందూ సాంప్రదాయాల గొప్పదనం గురించి వివరించారు. ఈ సందర్భంగా వేద పండితులు రుద్రాభిషేకం, సామూహిక వ్రతాలు, దీపాలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్న సంతర్పణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణమూర్తి, సుబ్బరాయ శర్మ, శ్రీనివాస్, సుధాకర్, నర్సింహారావు, కరుణాకర్, శంకర్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, భువనేశ్వరి, రమణి, కల్యాణి, బాలపరమేశ్వరి, పార్వతి, ఛాయాదేవి, మూర్తి, కులకర్ణి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల త్యాగాలను బీఆర్ఎస్ మర్చిపోదు


ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కృష్ణారావుతో బీఆర్ఎస్ నాయకులు

ఓల్డుబోయినపల్లి, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): ఉద్యమకారుల త్యాగాలను బీఆర్ఎస్ ఎప్పటికీ మర్చిపోదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో ఉద్యమ నాయకులు వాసూయాదవ్, రాజూగౌడ్ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ బంక్వెట్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి ఉద్యమ నాయకుడు కష్టకాలంలో సైతం బీఆర్ఎస్ వెంట నడుస్తున్నందుకు ప్రతి కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అనంతరం బీఆర్ఎస్‌కు చెందిన ఉద్యమ నాయకులకు శాలువా పూలమాలతో సత్కరించారు.

గ్యార్వీ షరీఫ్ ఉత్సవం

హైదర్‌నగర్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ తారక రామారావు నగర్‌లో సమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వీ షరీఫ్ వేడుకలకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరయ్యారు. ప్రార్థనా కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం అన్న సమారాధన ప్రారంభించారు. కార్యక్రమంలో షౌకత్ అలీ మున్నా, కరీం, జగదీష్, ఖాజా, శివ, సంతోష్, రహ్మాన్, యాకూబ్, సంపత్, సలీం తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ పూజలు


విగ్రహ ప్రతిష్ఠ పూజలో పాల్గొన్న కార్పొరేటర్ నర్సింహయాదవ్, తెలంగాణ రజక సాగర సంఘం సభ్యులు

ఓల్డుబోయినపల్లి, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): ఓల్డు బోయినపల్లి డివిజన్ అంజయ్యనగర్ శివాలయం గుడిలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. అంజయ్యనగర్‌కు చెందిన తెలంగాణ రజక సాగరసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు బాలయ్య, సభ్యులు సత్యనారాయణ, కొండయ్య, రాములు, వెంకటయ్య, చంద్రయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉదయ్‌యాదవ్, సీనియర్ నాయకుడు కర్రె జంగయ్య పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు


సభ్యత్వ నమోదు కార్యక్రమంలో హరి సురేష్ తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): నందమూరి సుహాసిని అక్క యువసేన అధ్యక్షుడు హరి సురేష్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ డివిజన్ పరిధి శ్రీహరినగర్ వసుంధర హాస్పిటల్ సెంటర్‌లో ఆదివారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. రూ. 100 చెల్లించి పార్టీ సభ్యత్వం తీసుకుంటే రూ. 5లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఓటర్లతో పాటు ఏపీ వాళ్లు కూడా సభ్యత్వం తీసుకోవచ్చన్నారు. గతంలో ఉన్న మెంబర్ షిప్‌ను రెన్యువల్ చేసుకోవచ్చు. కొత్త ఓటర్ ఐడీతో కొత్తగా సభ్యత్వం తీసుకోవచ్చన్నారు.


ప్రమాద స్థలంలో పడి ఉన్న గుర్తు తెలియని మహిళ మృతదేహం

కారు ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి

తిరుమలగిరి నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): వేగంగా దూసుకొచ్చిన కారు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఈ దుర్ఘటన జరిగింది. ఎస్సై ఆంథోని అమ్మ తెలిపిన వివరాల ప్రకారం... రసూల్‌పురాకు చెందిన డ్రైవర్ మారుతి తన కారులో రసూల్‌పురా నుంచి బొల్లారం వైపు వెళ్తూ లోతుకుంట వద్ద రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని మహిళను ఢీకొట్టాడు. మహిళలకు తీవ్రగాయాలు కావడంతో పోలీసులు 108లో గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మరోవైపు మహిళను ఢీకొట్టడంతో అదుపుతప్పిన కారు ముందుకు దూసుకెళ్లి ఇద్దరు వాహనదారులను ఢీకొట్టడంతో వారు కింద పడిపోయారు. ఇద్దరికీ పోలీసులు ప్రథమ చికిత్స చేయించి పంపించారు. ప్రమాదానికి కారణమైన కారును పోలీసులు సీజ్ చేసి డ్రైవర్‌ను అరెస్టు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి పెంచాలి


స్విమ్మింగ్ పోటీలో గెలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీలోని బౌరంపేట బ్లూ వేవ్స్ స్విమ్ అకాడమీ వారు నిర్వహించిన ఫిన్ స్విమ్మింగ్ స్టేట్ ఫెడరేషన్ కప్ 2024 చాంపియన్ షిప్ కార్యక్రమంలో నిజాంపేట డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్సీ గెలిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరంవారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసాన్ని ఇస్తాయని, చిన్నతనం నుంచే క్రీడలపై విద్యార్థులకు ఆసక్తి పెంచాలని, పోటీల్లో ప్రతీ ఒక్కరూ గెలుపు, ఓటమిలు పట్టించుకోకుండా ముందుకుసాగుతూ, క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫిన్‌స్విమ్మింగ్ జనరల్ సెక్రటరీ దినేష్ రాజారియా, డైరెక్టర్ విజయ్, ఫాక్స్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి, కౌన్సిలర్లు మురళీయాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు సురేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూపు-3 పరీక్షలు

- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్, పోలీసుల నిఘా

బాలానగర్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): గ్రూపు-3 పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా మొదలయ్యాయి. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అధికారులు 4 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా బాలానగర్ సీఐ నర్సింహరాజు నేతృత్వంలో బందోబస్తును ఏర్పాటు చేశారు. చింతల్ డివిజన్ పాపయ్యయాదవ్‌నగర్‌లోని రెయిన్‌బో ఇంటిగ్రేటెడ్ జూనియర్ కాలేజీ (5,213) రెయిన్‌బో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ కాలేజీ, (5,212), ఏపీహెచ్‌బీ కాలనీ గీతాంజలి డిగ్రీ కాలేజీ(5,206), బాలానగర్ సెయింట్ మార్టిన్ హైస్కూల్(5,106)లో ఈ సెంటర్లను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్‌ను అమలు చేశారు. పరీక్షా కేంద్రాలను బాలానగర్ డివిజన్ డీసీపీ సురేష్‌కుమార్, ఏసీపీ హనుమంతరావు సందర్శించారు. ఆదివారం జరిగిన ఈ పరీక్షలో రెయిన్‌బో ఇంటిగ్రేటెడ్ జూనియర్ కాలేజీ సెంటర్‌లో 360మంది పరీక్షలు హాజరు కావాల్సి ఉండగా 295 మంది హాజరయ్యారు. రెయిన్‌బో ఇంటిగ్రేటెడ్ డిగ్రీ కాలేజీ సెంటర్‌లో 312మంది హాజరు కావాల్సి ఉండగా 254, గీతాంజలి డిగ్రీ కళాశాల సెంటర్‌లో 576మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 328, సెయింట్ మార్టిన్ స్కూల్ సెంటర్‌లో 912మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 537 మంది పరీక్ష రాసినట్లు అధికారులు తెలియజేశారు.


బాలానగర్ సెయింట్ మార్టిన్ స్కూల్‌లో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీసీపీ సురేష్‌కుమార్‌తో ఏసీపీ హనుమంతరావు, సీఐ నర్సింహరాజు

పెయింటింగ్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం

హైదర్‌నగర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): పిల్లలకు ఏకాగ్రత పెంచేందుకు చిత్రలేఖనం పోటీలు ఎంతో దోహదపడతాయని ఎంఎస్ఎంఈ డీఎఫ్‌వో అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.వి. దశరత్ అన్నారు. ఈమేరకు బాలల దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 10న ఆర్ట్ బార్ నిర్వహించిన పెయింటింగ్ పోటీల్లో విజేతలకు ఆదివారం కూకట్‌పల్లి పటేల్‌కుంట పార్కు బహుమతుల ప్రదానం జరిగింది. ఈకార్యక్రమానికి దశరత్ ముఖ్యఅతిథిగా హాజరై బాల్యం నాడు-నేడు అనే అంశం మీద వేసిన చిత్ర ప్రదర్శనను ఆయన తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్కూల్స్‌లో పిల్లలు ర్యాంకుల కోసం ఒత్తిడికి లోనవుతున్నారని, ఒత్తిడి నుండి పిల్లలను బయటపడేసేందుకు తల్లిదండ్రులు చిత్రలేఖనం పట్ల ఆసక్తికలిగేలా ప్రోత్సహిస్తే సత్ఫలితాలు ఇస్తుందన్నారు. ఆర్ట్ బార్ డైరెక్టర్ రాజశేఖర్ సులభంగా బొమ్మలు వేసే మెళకువలు గురించి మెడోస్ట్రేషన్ నిర్వహించారు. అనంతరం విజేతలకు షీల్డులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.


పెయింటింగ్ ప్రదర్శనను తిలకిస్తున్న ఎస్.వి. దశరత్, రాజశేఖర్

కట్టుదిట్టమైన భద్రత నడుమ గ్రూప్-3 పరీక్షలు

ఖేల్‌కాలనీ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం కట్టుదిట్టమైన భద్రత నడుమ గ్రూప్-3 పరీక్షలు జరిగాయి. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. కాలనీలోని భారతీయ విద్యాభవన్స్ జ్యోతి విద్యాలయ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు పరీక్షలు రాశారు. పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులను పరిశీలించి పరీక్షా కేంద్రాల్లోకి పంపారు.


స్పీకర్ గడ్డ ప్రసాద్‌కు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు నాయకుల స్వాగతం

గచ్చిబౌలి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగివచ్చిన సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అనీల్‌కుమార్ యాదవ్, కార్యకర్తలు.



సమావేశంలో ప్రసంగిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య

హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం

గచ్చిబౌలి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైయిందని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకిచ్చిన ఆరు హామీలను అమలు పరచడంలో విఫలమైన ప్రభుత్వం, రాష్ట్ర అభివృద్ధిని మరిచిందన్నారు. ఇల్లులేని నిరుపేదలు దాదాపు 12 వందల మంది జిల్లా కలెక్టర్‌కు దరకాస్తు చేసుకున్నారని, వారికి ఇళ్లు కేటాయించేవరకు పోరాటం సాగిస్తామన్నారు. నియోజకవర్గంలో ప్రతీ నిరుపేదకు సొంతింటి కలలను నెరవేర్చే వరకు సీపీఐ నిరంతరం పోరాటం సాగిస్తుందన్నారు. రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, కార్యదర్శి రామకృష్ణ, దళిత కుల పోరాట సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటస్వామి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


కార్పొరేటర్ శ్రీనివాస్‌తో కోకోనట్ గ్రో అసోసియేషన్ సభ్యులు

సమస్యల పరిష్కారానికి కృషి

● కార్పొరేటర్ శ్రీనివాస్

మియాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ పరిధిలోని కోకోనట్ గ్రో అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీనివాస్ అన్నారు. అసోసియేషన్ సభ్యులతో సమావేశమై సమస్యలపై చర్చించారు. ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రాంకిషోర్, శ్రీనివాస్ రెడ్డి, గంగరాజు యాదవ్, రాజశేఖర్‌రెడ్డి, రవి, వివేకానంద రెడ్డి, ప్రసన్న, రాజేష్, సంతోష్, రవికిరణ్, రమేష్‌రెడ్డి, ఫిణిరామ్, కరీం, శరత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

హైదర్‌నగర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కేపీహెచ్‌బీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్ చందానాయక్ నగర్ తండాకు చెందిన ఎండ అప్పారావు(25) హఫీజ్‌పేట్‌లోని కోకకోలా గోడౌన్‌లో పనిచేస్తున్నాడు. ఈ నెల 16న ఉదయం 9.30 గంటలకు పనికి వెళ్లి ఆదివారం తెల్లవారు జామున ఇంటికి వచ్చే క్రమంలో కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ ఇందూ ఫార్చ్యూన్ దాటిన తర్వాత ఫుట్‌పాత్‌పై ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టాడు. సమాచారం అందుకున్న మృతుడి సోదరుడు ఎండ ప్రదీప్ సంఘటనా స్థలానికి చేరుకొని చూడగా అప్పటికే తల, ఛాతిపై తీవ్ర గాయాలై రక్తస్రావమై మృతి చెందినట్టు గుర్తించాడు. మృతిడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మియాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): బీకే ఎన్‌క్లేవ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాదాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జేపీ నగర్, జనప్రియ కాలనీ, కృష్ణ సాయి ఎన్‌క్లేవ్, వెంకట లక్ష్మీ నగర్, మస్తామహబూబ్‌పేట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

రాయదుర్గం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు పీజేఆర్ నగర్, టెలికామ్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ భాస్కర్ తెలిపారు.

బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో..

● రోడ్లకిరువైపుల పేరుకుపోయిన వ్యర్థాలు
● ప్లాస్టిక్ కవర్లు, చెత్తను తింటున్న మూగజీవాలు
● చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం

పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తం


ప్లాస్టిక్ కవర్లు, చెత్తను తింటున్న మూగ జీవాలు


సంత ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్త


ఎల్‌ఐజీ చెక్‌పోస్ట్ వద్ద దర్శనమిస్తున్న వ్యర్థాలు


ప్రధాన రహదారిలో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు

ఖేల్‌కాలనీ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కాలుష్యానికి దూరంగా పచ్చని చెట్లు.. ఆహ్లాదకరమైన వాతావరణానికి పేరుగాంచిన బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్ నేడు పారిశుధ్య నిర్వహణ లేక కాలుష్యానికి నిదర్శనంగా మారింది. ఒకప్పుడు భెల్ అంటే మినీ ఊటీ అనేవారు. కానీ నేడు ఎక్కడ చూసిన రోడ్లకిరువైపులా చెత్తకుప్పలుగా పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు దర్శనమిస్తున్నా యి. కాలనీలోని పలు ప్రాంతాల్లో పేరుకుపోయిన వ్యర్థాలతో దుర్గంధం వెదజల్లుతోంది. గతంలో టౌన్‌షిప్ అం తటా పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేది. సమస్య పెద్దగా ఉండేదికాదు. ఫిర్యాదు అందిన వెంటనే అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించేవారు. నేడు ఆ పరిస్థితి లేదు. ఎల్‌ఐజీకాలనీ నుంచి భెల్ టౌన్‌షిప్‌కు వచ్చే ప్రధాన రహదారికి ఇరువైపులా ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తకుప్పలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. శనివారం సంత, బుధవారం సంత జరిగిన ప్రాంగణాల్లో చెత్త కుండీలను శుభ్రం చేయకపోవడంతో అవి నిండిపోయాయి. వ్యర్థాలు రోడ్డుపైకి రావడంలో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. చెత్తకుప్పలు తొలగించకపోవడంతో ప్లాస్టిక్ కవర్లు వ్యర్థాలను మూగజీవాలు తింటున్నాయి. ఉన్నతాధికారులు, నేతలు ఉంటే ప్రాంతాల్లో నిత్యం పారిశుధ్య పనులను చేపడుతున్న ఎస్టేట్ అధికారులు పరిసరాల పరిశుభ్రతను గాలికి వదిలేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పేరుకే ప్లాస్టిక్ కవర్ల నిషేధం

కాలనీలో వ్యాపారులు ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని యాజమాన్యం నిషేధించింది. దీనిపై ప్రకటనలు చేస్తూ, దుకాణదారులకు నోటీసులు అందించారు. అయితే దాని అమలులో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. దీంతో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైన ఎస్టేట్ అధికారులు స్పందించి కాలనీలో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.



విఫలమైన అధికారులు

కాలనీలో పారిశుధ్య నిర్వహణలో యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోంది. ఎక్కడి చూసినా చెత్తకుప్పలు దర్శమిస్తున్నాయి. సక్రమంగా చెత్తను తొలగించకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దేవాలయాలు, మార్కెట్ యార్డుల వద్ద పరిస్థితి దయనీయంగా మారింది. అంటువ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉంది. అధికారులు గుత్తేదారులతో పనులు చేయించడంలో విఫలమవుతున్నారు.

-కంది శ్రీనివాస్, హెచ్‌ఎంఎస్ కార్మిక సంఘం అధ్యక్షుడు

ప్రజల్లో అవగాహన రావాలి

పారిశుధ్య నిర్వహణపై యాజమాన్యం అన్ని చర్యలు తీసుకుంటోంది. టౌన్‌షిప్‌లో ప్లాస్టిక్‌ని పూర్తిగా నిషేధించాం. టౌన్‌షిప్ నుంచి ఎంఐజీ, ఎల్‌ఐజీకు వెళ్లే ప్రధాన రహదారులపై చెత్తవేస్తున్నారు. శివారు ప్రాంతాల్లో నుంచి కాలనీలోకి ప్రవేశించేందుకు దారి ఉండడంతో రహదారుల వెంటే చెత్త పడేస్తున్నారు. వాటిని ఎప్పటికప్పుడు తొలగిస్తునాం. అయినప్పటికీ మళ్లీ వేస్తున్నారు. ప్రజల్లో అవగాహన వస్తేనే సమూలంగా నిర్మూలించలేము. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక ప్రణాళికను రూపొందించి అమలు పరుస్తున్నాం. కాలనీవాసులు, కార్మికులు సహకారం అందించాలి.

-సురన్ ప్రసాద్, ఏజీఎం టౌన్‌షిప్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్



కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో ప్రపంచ ప్రీ మెచ్యూరిటీ డే



జెండా ఊపి వాకథాన్‌ను ప్రారంభిస్తున్న సినీ నటులు ఆది, సాయికుమార్



ప్రీ మీథాన్-2024లో పాల్గొన్న యువతీయువకులు

రాయదుర్గం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): నెలలు నిండక ముందే పుట్టే పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రముఖ సినీ నటులు ఆది, సాయికుమార్ అన్నారు. కొండాపూర్‌లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో ఆదివారం ప్రపంచ ప్రీ మెచ్యూరిటీ డేను పురస్కరించుకొని వాకథాన్ నిర్వహించారు. కార్యక్రమానికి కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు, కిమ్స్ కడల్స్ నియోనాటాలజీ విభాగం క్లినికల్ డైరెక్టర్, పీడియాట్రిక్స్ డాక్టర్ అపర్ణతో కలిసి వాకథాన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన ఆస్పత్రిలో అన్ని సదుపాయాలు ఉన్న చోట ప్రసవం అయ్యేలా చూసుకుంటే తల్లి, పిల్లలకు ఎలాంటి సమస్య ఉండదన్నారు. నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు సరైన వైద్య సంరక్షణలో పుట్టటం వలన ఈ రోజు ఆరోగ్యంగా, ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. తల్లి దండ్రులకు ఈ విషయంలో అవగాహన కల్పించేందుకు కిమ్స్ కడల్స్ చేపట్టిన వాకథాన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఎండీ డాక్టర్ భాస్కర్‌రావు మాట్లాడుతూ నెలలు నిండక ముందే పుట్టే పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వారికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా చూడొచ్చునన్నారు. కిమ్స్ కడల్స్ ఆస్పత్రి ప్రత్యేకంగా పిల్లల సంరక్షణ కోసమే ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు, తల్లిదండ్రులు, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా ప్రీ మిథాన్-2024

రాయదుర్గం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): రాయదుర్గం నాలెడ్జ్ సిటీలోని టీ వర్క్స్‌లో ఆదివారం ప్రీ మిథాన్-2024 ఉత్సాహంగా సాగింది. టీ వర్క్స్ నుంచి హైటెక్ సిటీ వరకు సాగింది. ప్రీ మెచ్యూరిటీ పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం ఎక్స్‌స్ట్రామైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రీ మాథాన్ 3వ ఎడిషన్‌లో తెలంగాణ ఐటీ, ఇండస్ట్రియల్ అండ్ కామర్స్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ తెలంగాణ గారిత్ విన్ ఓన్, టీ వర్క్స్ సీఈఓ జోగిందర్ తనికెల్ల, రేయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్ సీఎండీ డాక్టర్ రమేష్ కంచర్ల, సుమారు 2 వేల మంది కార్యక్రమంలో పాల్గొన్నారు.


జాతీయ సదస్సుకు హాజరైన ప్రతినిధులు

కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

● పవన్‌కుమార్

ఖేల్‌కాలనీ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కార్మికులు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ హక్కుల సాధన కోసం కృషి చేస్తామని పబ్లిక్ సెక్టార్ నేషనల్ ఎంప్లాయిస్ కాన్ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు పవన్‌కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు, హక్కులు, పదోన్నతలు ఇతర సమస్యలపై బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని ఇంటర్నేషనల్ క్లబ్‌లో రెండు రోజులు పాటు జరిగిన జాతీయ స్థాయి సదస్సు జరిగింది. సదస్సులో పలు ప్రధాన అంశాలపై చర్చించారు. పవన్ కుమార్ మాట్లాడుతూ పరిశ్రమలో కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యతనిచ్చేలా చర్యలు చేపట్టాలని, మెరుగైన వైద్య సేవలు అందేలాచూడాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో చర్చించి, దశలవారీగా పరిష్కరిస్తామన్నారు.

కార్యక్రమంలో బీఎంఎస్ భెల్ శాఖ అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, కాన్ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి వెంగల్‌రావు, ఉపాధ్యక్షుడు మల్లేశం తదితరులతో పాటు బీహెచ్‌ఈఎల్, హెచ్‌ఎఎల్ పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టీపీసీ, ఎస్‌హెచ్‌పీసీ, టీహెచ్‌డీసీ, ఓఎన్‌జీసీ, ఐఓసీఎల్, నాల్కో, అలింకో, ఎంటీఎస్‌ఎల్, బీఎస్ఎన్‌ఎల్, బీడీఎల్, మిధాని, ఎఫ్‌సీఐ, ఐఆర్‌ఈఎల్, ఆర్‌ఈఐఎల్, హెచ్‌ఈసీ, ఎన్‌బీసీసీ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్‌ఎంఆర్ హైలాండ్ అపార్ట్‌మెంట్ కార్యవర్గం ఎన్నిక

మియాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మియాపూర్‌లోని ఎస్‌ఎంఆర్ హైలాండ్ అపార్ట్‌మెంట్ వాసులు తమ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులుగా జయతీర్థరావు, నవీన్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్, కోశాధికారులుగా పిచ్చయ్య, హరికిషోర్, కార్యదర్శులుగా శోభ, సుగుణ, బాలరాజ్, రాజేష్ పాండే, గౌరవాధ్యక్షుడిగా మల్లారెడ్డి, సదానంద, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా వాణి, కల్యాణ్, వేదశ్రీ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.

ఉద్యమకారుల త్యాగాలను బీఆర్ఎస్ మర్చిపోదు



ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కృష్ణారావుతో బీఆర్ఎస్ నాయకులు

ఓల్డుబోయినపల్లి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఉద్యమ కారుల త్యాగాలను బీఆర్ఎస్ ఎప్పటికీ మర్చిపోదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో ఉద్యమ నాయకులు వాసూయాదవ్, రాజూ గౌడ్ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ బంక్వెట్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ప్రతి ఉద్యమ నాయకుడు కష్టకాలంలో సైతం బీఆర్ఎస్ వెంట నడుస్తున్నందుకు ప్రతి కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అనంతరం బీఆర్ఎస్‌కు చెందిన ఉద్యమ నాయకులకు శాలువా పూలమాలతో సత్కరించారు.

విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి పెంచాలి

● ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీలోని బౌరంపేట బ్లూవేవ్స్ స్విమ్ అకాడమీ వారు నిర్వహించిన ఫిన్ స్విమ్మింగ్ స్టేట్ ఫెడరేషన్ కప్-2024 చాంపియన్ షిప్ కార్యక్రమంలో నిజాంపేట డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్‌తో కలిసి శంభీపూర్ రాజు గెలిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ చిన్నతనం నుంచే క్రీడలపై విద్యార్థులకు ఆసక్తి పెంచాలన్నారు. కౌన్సిలర్లు మురళీయాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఐటీఎఫ్ టెన్నిస్ రన్నరప్‌గా లక్ష్మిశ్రీ


పతకంతో లక్ష్మిశ్రీ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఐటీఎఫ్ వరల్డ్ టెన్నిస్ టూర్ జూనియర్ కేటగిరీలో హైదరాబాద్ అమ్మాయి దండు లక్ష్మిశ్రీ జోడీ రన్నరప్‌గా నిలిచింది. నైరోబిలో జరిగిన ఈ పోటీల్లో సెమీఫైనల్స్‌లో లక్ష్మిశ్రీ-ఐశ్వర్య జాదవ్ ద్వయం 4-1, 4-1తో నైనిక-ఇషి మహేశ్వరిపై నెగ్గి, ఫైనల్లో ప్రవేశించింది. వర్షం కారణంగా ఫైనల్ రద్దు కావడంతో టోర్నీలోని ఇతర మ్యాచ్‌ల ప్రదర్శన ఆధారంగా లక్ష్మిశ్రీ జోడీకి రన్నరప్ టైటిల్‌ను ప్రదానం చేశారు.



పోలీసుల అదుపులో ట్రాన్స్‌జెండర్లు

పోలీసుల అదుపులో ట్రాన్స్‌జెండర్లు

● ప్రజలను ఇబ్బందులు పెడుతున్న వారిని పట్టుకొన్న సైబరాబాద్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): అశ్లీల నృత్యాలు, అసభ్య ప్రవర్తనతో న్యూసెన్స్ క్రియేట్ చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న 12 మంది ట్రాన్స్‌జెండర్స్‌ను సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని నానక్‌రామ్‌గూడ పరిసరాల్లో ట్రాన్స్ జెండర్స్ న్యూసెన్స్ ఎక్కువగా ఉందని సమాచారం వచ్చింది. దాంతో సైబరాబాద్ ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన ఆదేశాలతో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఇన్‌స్పెక్టర్ జేమ్స్ తన బృందంతో రంగంలోకి దిగారు. అర్ధనగ్నంగా తమ శరీరాన్ని అసభ్యంగా బహిర్గతం చేస్తూ పాటలు పాడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న 12 మంది ట్రాన్స్‌జెండర్స్‌ను అదుపులోకి తీసుకొని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. ట్రాన్స్‌జెండర్స్ బహిరంగ ప్రదేశాల్లో ట్రాఫిక్ జంక్షన్‌లలో అసభ్యంగా ప్రవర్తించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ హెచ్చరించారు.

లక్షలు వెచ్చించారు... సంరక్షణ మరిచారు

ఆక్సిజన్‌పార్కును పట్టించుకోని అధికారులు

గాజులరామారం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): పార్కుకు వచ్చే సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచాల్సిన ఆక్సిజన్ పార్కు విహీనంగా తయారైంది. పార్కు సుందరీకరణకు అధికారులు వివిధ రకాల ఆకృతులతో ఏర్పాటు చేసిన బొమ్మలు, పార్కు ప్రధాన గేటు, ఆర్చ్‌పై అందంగా రూపుదిద్దుకున్న జింక, పులి, ఎలుగుబంటు, గుమ్మటాల బొమ్మలకు రంగులు వెలిసిపోయి, విహీనంగా కనబడుతున్నాయి. గాజులరామారం డివిజన్‌లోని గాజులరామారం నుంచి లాల్‌సాహెబ్‌గూడకు వెళ్లే ప్రధానరోడ్డులోని జీహెచ్‌ఎంసీ, ఫారెస్టు అధికారుల సంయుక్త నిర్వహణలో సుమారు 20 ఎకరాల్లో లక్షలు వెచ్చించి ఆక్సిజన్ పార్కును ఏర్పాటు చేశారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి చూపర్లను ఆకట్టుకునే విధంగా బొమ్మలు ఏర్పాటు చేసి రంగులు అద్దారు. కానీ వాటి సంరక్షణ మరువడంతో ఆ బొమ్మలు వెలిసిపోయాయి. ఆకతాయిల చేతిలో మరికొన్ని బొమ్మలు విరిగిపోయి, పార్కులో పడి ఉన్నాయి. దీనికి తోడు కొందరు పోకిరీలు ఆడుకునే ఆట వస్తువులను తీసుకు వెళ్లిపోయారు. వీటిని అరికట్టాల్సిన అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో పార్కులో ఏర్పాటు చేసిన బొమ్మలు ఆనవాళ్లు లేకుండా పోయాయని పార్కుకు వచ్చే సందర్శకులు వాపోతున్నారు. ప్రస్తుతం ఉన్నవాటికైనా కొత్త రంగులు వేసి, పార్కును మరింత సుందరీకరణగా తీర్చి దిద్దాలని పలువురు కోరుతున్నారు.


అందవికారంగా ఆక్సిజన్ పార్కు ప్రధాన ద్వారం


రంగులు వెలిసిపోయిన పులి బొమ్మ


రంగులు వెలిసిపోయిన జింక బొమ్మలు


రంగు పోయి కనబడుతున్న గుమ్మటం

సందడిగా వన భోజనాలు

నియోజకవర్గ పరిధిలోని నిజాంపేట్, దుండిగల్, కుత్బుల్లాపూర్‌లలో కార్తీకమాసం సందర్భంగా వివిధ కులాలు, సంఘాల వారు ఆదివారం వనభోజనాలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

స్నేహ భావానికి, సమైక్యతకు చిహ్నం : ఎమ్మెల్యే


వన భోజనాల్లో కార్యక్రమంలో కోలాటాన్ని తిలకిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): వనభోజనాలు ఆధ్యాత్మిక స్నేహభావానికి, సమైక్యతకు చిహ్నమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట బంగారు మైసమ్మ దేవాలయం వద్ద శ్రీవాసవి ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు చేసిన కార్తీకమాస వన భోజనాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్, కృష్ణమూర్తి, విశ్వనాథ్, పవన్, శ్రీకర్, మహేష్, మురళీ, శ్రావన్ పాల్గొన్నారు.

వన భోజనాలు ఐక్యతను చాటుతాయి : కూన



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): ఆదివారం హెచ్ఎంటీ కాలనీలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో వీ.ఎం.ఆర్ కాపు సేవాసమితి ఆధ్వర్యంలో వనభోజన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కార్తీక వనభోజనం కాపు కులసంఘం ఐక్యతను చాటిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు లింగం రవి, బీఎస్ఎన్ మూర్తి, ఉపాధ్యక్షులు ఎస్.అర్జున్, చిన్నమణికంఠ, కోట సుధాకర్, కోట రామ్మోహన్, సతీష్, కిషోర్, వెంకట్, కాపు సంఘం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

దుండిగల్‌లో

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం హెచ్ఎంటీ కాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవాలయం, గాజులరామారం యండమూరి లే-అవుట్, వీఎంఆర్ కాపు సేవాసమితి, వివిధ కుల సంఘాల వారు ఏర్పాటు చేసిన కార్తీకమాస వన భోజనాల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు.



బాచుపల్లిలో



బాచుపల్లిలో జరిగిన కార్తీక మాస ఆర్యవైశ్య వనభోజనాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యువ నాయకుడు కాసాని వీరేష్ పాల్గొని, అక్కడ జరిగిన పూజల్లో మమేకమయ్యారు. కార్యక్రమంలో వారణాసి రామ్, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ఉన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

నియోజకవర్గం 130 సుభాష్‌నగర్ డివిజన్ ఎస్ఆర్‌నాయక్‌నగర్, అపురూపకాలనీ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, సురేష్ రెడ్డి, రాజేందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్రగతినగర్‌లో

నిజాంపేట్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): సమాజంలో ఆధ్యాత్మికత, స్నేహభావం, సమైక్యత, అందరినీ ఒకటిగా కలిపేది వన భోజనాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతినగర్ చౌరస్తాలో మున్నూరు కాపుసంఘం ఏర్పాటు చేసిన వనభోజన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



అధ్వాన్నంగా అంతర్గత రోడ్లు..
రాకపోకలు సాగేదెలా!

- పట్టించుకోని పాలకులు
- ప్యాచ్ వర్కులు పూర్తిచేయని దుస్థితి
- రోడ్లపైనే నిర్మాణ సామాగ్రి
- రోడ్లపై గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందులు

షాపూర్‌నగర్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): సూరారం, గాజులరామారం డివిజన్‌ల పరిధిలోని పలుబస్తీలు, కాలనీల్లో అంతర్గత రోడ్లు తవ్వి వదిలేయడంతో ఈ రోడ్ల వెంట రాకపోకలు సాగించేవారు ఇబ్బందులకు గురవుతున్నారు. అభివృద్ధి పేరుతో గత ప్రభుత్వం ఎన్నికల ముందు హడావిడిగా రోడ్లను తవ్వి డ్రైనేజీ పైపులైన్లు వేశారు. తర్వాత ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని పనులను మధ్యలోనే నిలిపివేశారు. ఎన్నికలు ముగిసి దాదాపు సంవత్సరం కావస్తున్నా తవ్విన రోడ్లకు ప్యాచ్‌వర్కు పనులు చేపట్టకపోవడంతో ప్రయాణం నరకయాతనగా మారిందని ప్రజలు వాపోతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఇప్పటి వరకు ఏ ఒక్కరోడ్డుకు


సూరారం ప్రొఫెసర్ జయశంకర్ కాలనీ ప్రధానరోడ్డు

మరమ్మతులు పనులు చేపట్టలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం రోడ్లు నిర్మించకపోయినా, తవ్విన రోడ్లకు మరమ్మతులు చేయకపోవడం విడ్డూరంగా ఉంది. ప్యాచ్‌వర్కు పనులు చేయని కారణంగా రోడ్డు మధ్యలో గుంతలు పడి రాత్రివేళ ప్రమాదాల బారిన పడుతున్నారు.

కుచించుకుపోతున్న అంతర్గత రోడ్లు

కాలనీలు, బస్తీల్లో ఇళ్ల నిర్మాణాలు, ఇరుకుగా ఉన్న రోడ్లపై నిర్మాణ సామాగ్రి నెలల తరబడి వదిలేస్తుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం వాటిల్లుతుంది. అంతేకాకుండా కంకర, డస్ట్, ఐరన్, ఇటుకలు, కట్టెలు తదితర సామాగ్రిని రోడ్ల పైనే వేయడంతో రోడ్లు కుచించుకుపోతున్నాయి. తవ్విన రోడ్లు, కుచించుకుపోతున్న అంతర్గత రోడ్లపై అధికారుల నిఘా కొరవడటంతోనే ఇలా జరుగుతోందని ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికైనా రోడ్లకు మరమ్మతులు నిర్వహించి, కుంచించుకుపోయిన రోడ్లను పునరుద్ధరించాలని పలువురు కోరుతున్నారు.

రోడ్లపైనే బిల్డింగ్ మెటీరియల్

ఇళ్ల నిర్మాణం చేపడుతున్న యజమానులు నిర్మాణానికి వినియోగించే మెటీరియల్ రోడ్లపైనే వేయడంతో, తెలియనివారు అక్కడవరకు వచ్చి వెనుతిరిగి వెళ్ళాల్సిన దుస్థితి నెలకొంటుంది. కొంతమంది రోడ్లను ఆక్రమించుకొని ఇళ్లను నిర్మిస్తుండటంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అంతర్గత రోడ్లలో రాకపోకలు సాగించలేని పరిస్థితులు నెలకొన్నాయి.

- ఎస్‌వీఎన్. చారి, ఆదర్శనగర్


హెచ్ఎంటీ కాలనీలో 3వ రోడ్డు దుస్థితి


షాపూర్‌నగర్ పాత పోస్టాఫీసు వద్ద ఇరువైపులా భవనాలు నిర్మించడంతో కుచించుకుపోయిన రోడ్డు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గాజులరామారం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం విద్యుత్ సబ్‌స్టేషన్ 11కేవీ శ్రీరామ్‌నగర్, ఉషోదయ ఫీడర్లలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ తీగల మరమ్మతు పనుల దృష్ట్యా ఉదయం 11 గంటల నుంచి 4గంటల వరకు ఎన్టీఆర్‌నగర్, శ్రీరామ్‌నగర్, బేకరిగడ్డ, భాస్కరబస్తీ, ఎస్‌సీబీనగర్, రోడామేస్త్రినగర్, వల్లభాయ్‌పటేల్‌నగర్, ఎంఎస్ ఫంక్షన్‌హాల్ రోడ్డులో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఏఈ చైతన్య భార్గవ్ ప్రకటనలో తెలిపారు.

గాంధీనగర్‌లో ఉచిత వైద్య శిబిరం

దుండిగల్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్, మహాత్మాగాంధీ కమ్యూనిటీ హాల్లో మెడివిజన్ ఆస్పత్రి వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు జల్దా లక్ష్మీనాథ్ పాల్గొన్నారు. అనంతరం పలువురు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు మేకల ఎల్లయ్య, సత్యనారాయణ, తిమ్మయ్య, మణికంఠ, వైద్యులు ప్రేమ్ సంజయ్, సిబ్బంది రాజశేఖర్ పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న లక్ష్మీనాథ్

జల మండలి కార్యాలయం ముందు ధర్నా

దుండిగల్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్‌లో గత కొన్ని నెలలుగా మంజీర తాగునీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఎమ్ఎన్ రెడ్డి కాలనీ ఫేజ్-1 వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, అధ్యక్షులు సంపత్‌గౌడ్ ఐడీపీఎల్, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారుల తీరును నిరశిస్తూ జల మండలి కార్యాలయం వద్ద సోమవారం ధర్నాకు పిలుపు నిచ్చారు. ఈ ధర్నాకు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం

గాజులరామారం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవడం ప్రాథమిక బాధ్యత అని బీజేపీ నేత పీ.శివాజీరాజ్ అన్నారు. కొంపల్లి మున్సిపల్ 12, 13 వార్డుల్లో సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సతీష్‌సాగర్ ఆధ్వర్యంలో పలు అపార్టుమెంట్ వాసులకు ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, రాధాకృష్ణ, మహేందర్ పాల్గొన్నారు.


ఓటుహక్కును నమోదు చేయించుకుంటున్న అపార్టుమెంట్ వాసులు

విధుల్లోనే కాదు మానవత్వంలోనూ ముందుంటాం

కుత్బుల్లాపూర్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): గ్రూప్3 పరీక్షలు రాయడానికి జీడిమెట్లలోని గౌతమి కాలేజీకి ఓ విద్యార్థిని హడావుడిగా వచ్చిన తరవాత తన ఎగ్జామ్స్ సెంటర్ బాలానగర్‌లోని గీతాంజలి కళాశాల అని తెలుసుకుని తీవ్ర ఇందోళనకు గురయింది. అక్కడే విధుల్లో ఉన్న జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ సకాలంలో తమ వాహనంలో విద్యార్థిని తీసుకెళ్లి సమయానికి పరీక్షా కేంద్రానికి చేర్చారు. సకాలంలో స్పందించిన జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసుల చేసిన సహాయానికి పలువురు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి పెంచాలి

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీలోని బౌరంపేట బ్లూ వేవ్స్ స్విమ్ అకాడమీ వారు నిర్వహించిన ఫిన్ స్విమ్మింగ్ స్టేట్ ఫెడరేషన్ కప్ 2024 చాంపియన్ షిప్ కార్యక్రమంలో నిజాంపేట డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్సీ గెలిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరంవారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసాన్ని ఇస్తాయని, చిన్నతనం నుంచే క్రీడలపై విద్యార్థులకు ఆసక్తి పెంచాలని, పోటీల్లో ప్రతీ ఒక్కరూ గెలుపు, ఓటమిలు పట్టించుకోకుండా ముందుకుసాగుతూ, క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫిన్‌స్విమ్మింగ్ జనరల్ సెక్రటరీ దినేష్ రాజారియా, డైరెక్టర్ విజయ్, ఫాక్స్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి, కౌన్సిలర్లు మురళీయాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు సురేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.


స్విమ్మింగ్ పోటీలో గెలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

నిరుపయోగంగా మేడ్చల్ రైతు బజార్

- కార్ల పార్కింగ్‌కు పరిమితమైన షెడ్లు
- చిరు వ్యాపారులను ఒక్కచోటికి తీసుకు రాలేక పోతున్న పాలకులు

మేడ్చల్ టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : స్థానిక చిరు వ్యాపారస్తుల కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి మేడ్చల్ పట్టణంలో ఏర్పాటు చేసిన రైతుబజార్ నిరుపయోగంగా మారింది. రైతు బజార్ ఏర్పాటుకు ముందు స్థానికంగా ఫుట్‌పాత్‌లపై, తోపుడుబండ్లపై పండ్లు, పూలు, కూరగాయలు అమ్ముకునే చిన్న వ్యాపారస్తులు తమకు వ్యాపార సముదాయం ఏర్పాటు చేయాలని పాలకుల చుట్టూ తిరిగారు. చివరికి అనేక తంటాలు పడి పాలకులు మార్కెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో పట్టణం నడి బొడ్డున రైతు బజార్ ఏర్పాటు చేశారు. సకల సౌకర్యాలతో ఏర్పాటు చేసిన రైతు బజార్‌లో చిరు వ్యాపారస్తులు మాత్రం తమ దుకాణాలు ఏర్పాటు చేసుకోవటానికి ముందుకు రావటం లేదు. 10 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మేడ్చల్ పట్టణం ప్రధాన మార్కెట్ సమీపంలో ఉన్న పశుసంవర్ధక శాఖకు చెందిన స్థలాన్ని మార్కెట్ కమిటీ వారు తమ ఆధీనంలో తీసుకుని రైతు బజార్‌ను ఏర్పాటు చేసి అక్కడ దాదాపు 80 దుకాణాలు నెలకొల్పేవిధంగా షెడ్లను ఏర్పాటు చేశారు. దీంతో మటన్ విక్రయించే వ్యాపారస్తులు కొన్ని షెడ్లలో తమ దుకాణాలు ప్రారంభించారు. దీంతో కొన్ని షెడ్లు వృధాగా ఉండి పోయాయి. వందల సంఖ్యలో చిరు వ్యాపారస్తులు ఎండకు ఎండుతూ...వానకు తడుస్తూ.. వ్యాపారం చేసుకుంటున్నారే తప్ప రైతు బజార్ షెడ్లను వినియోగించుకోవటానికి ముందుకు రావటం లేదు. కాగా స్థానిక చిరు వ్యాపారస్తులను ఒక చోటికి చేర్చడంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ, స్థానిక మున్సిపల్ అధికారుల మధ్య సమన్వయం లోపించటంతో ఈ పరిస్థితులు నెలకొన్నాయన్న ఆరోపణలు వినబడుతున్నాయి.


మేడ్చల్‌లో ఏర్పాటు చేసిన రైతు బజార్



ఫుట్‌పాత్‌లు, రోడ్లను వీడని వ్యాపారస్తులు..

మేడ్చల్ పట్టణంలోని వివేకనంద్ చౌరస్తా నుంచి మహవీర్ చౌరస్తా వరకు ఉన్న పాత జాతీయ రహదారి ఇరువైపులా, మధ్యన చిరు వ్యాపారస్తులు వందల సంఖ్యలో దుకాణాలు పెట్టుకుని వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. వీరిని రైతు బజార్ షెడ్లలో తరలించటానికి స్థానిక మార్కెట్ కమిటీ, మున్సిపల్ అధికారులు పలుమార్లు ప్రయత్నించినప్పటికీ వ్యాపారులు ఫుట్‌పాత్‌లు వదలటానికి సిద్ధంగా లేరని అధికారులు అంటున్నారు. ఫలితంగా ప్రధాన మార్కెట్‌లో నిత్యం ఫుట్‌పాత్‌పై వ్యాపారం చేసే వారితో వాహనాలు ముందుకు కదలని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

కార్ల పార్కింగ్ షెడ్లుగా మార్చుకున్న స్థానికులు..

రైతుబజార్‌లో ఖాళీగా ఉన్న షెడ్లను స్థానికంగా ఉన్న కొందరు తమ కార్లకు పార్కింగ్ షెడ్‌గా వాడుకుంటున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవటం గమనార్హం. మరికొందరు తమ ఇళ్ల వద్ద కారు పార్కింగ్‌కు స్థలం లేకపోవటంతో రైతు బజార్‌లో పార్కింగ్ చేసుకుంటున్నారు. అధికారులు సైతం కార్లు పార్కింగ్ చేస్తున్న వారిని చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నందున ఇక్కడ కార్లు పార్కింగ్ చేసే వారి సంఖ్య రోజుకింత పెరుగుతుంది. రైతుబజార్‌ను పట్టించుకునే వారు లేకపోవటంతో రాత్రివేళ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.


కార్లు పార్కింగ్ చేసుకున్న స్థానికులు

లక్షలు వెచ్చించారు... సంరక్షణ మరిచారు

ఆక్సిజన్‌పార్కును పట్టించుకోని అధికారులు

గాజులరామారం, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): పార్కుకు వచ్చే సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచాల్సిన ఆక్సిజన్ పార్కు విహీనంగా తయారైంది. పార్కు సుందరీకరణకు అధికారులు వివిధ రకాల ఆకృతులతో ఏర్పాటు చేసిన బొమ్మలు, పార్కు ప్రధాన గేటు, ఆర్చిపై అందంగా రూపుదిద్దుకున్న జింక, పులి, ఎలుగుబంటు, గుమ్మటాల బొమ్మలకు రంగులు వెలిసిపోయి, విహీనంగా కనబడుతున్నాయి. గాజులరామారం డివిజన్‌లోని గాజులరామారం నుంచి లాల్‌సాహెబ్‌గూడకు వెళ్లే ప్రధానరోడ్డులోని జీహెచ్ఎంసీ, ఫారెస్టు అధికారుల సంయుక్త నిర్వహణలో సుమారు 20 ఎకరాల్లో లక్షలు వెచ్చించి ఆక్సిజన్ పార్కును ఏర్పాటు చేశారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి చూపర్లను ఆకట్టుకునే విధంగా బొమ్మలు ఏర్పాటు చేసి రంగులు అద్దారు.

కానీ వాటి సంరక్షణ మరువడంతో ఆ బొమ్మలు వెలిసిపోయాయి. ఆకతాయిల చేతిలో మరికొన్ని బొమ్మలు విరిగిపోయి, పార్కులో పడి ఉన్నాయి. దీనికి తోడు కొందరు పోకిరీలు ఆడుకునే ఆట వస్తువులను తీసుకు వెళ్లిపోయారు.

వీటిని అరికట్టాల్సిన అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో పార్కులో ఏర్పాటు చేసిన బొమ్మలు ఆనవాళ్లు లేకుండా పోయాయని పార్కుకు వచ్చే సందర్శకులు వాపోతున్నారు. ప్రస్తుతం ఉన్నవాటికైనా కొత్త రంగులు వేసి, పార్కును మరింత సుందరీకరణగా తీర్చి దిద్దాలని పలువురు కోరుతున్నారు.


అందవికారంగా ఆక్సిజన్ పార్కు ప్రధాన ద్వారం


రంగులు వెలిసిపోయిన జింక బొమ్మలు


రంగు పోయి కనబడుతున్న గుమ్మటం


రంగులు వెలిసిపోయిన పులి బొమ్మ


రంగులు వెలిసిపోయిన సింహం బొమ్మ

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

హైదర్‌నగర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కేపీహెచ్‌బీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్ చందానాయక్ నగర్ తండాకు చెందిన ఎండ అప్పారావు(25) హఫీజ్‌పేట్‌లోని కోకకోలా గోడౌన్‌లో పనిచేస్తున్నాడు. ఈ నెల 16న ఉదయం 9.30 గంటలకు పనికి వెళ్లి ఆదివారం తెల్లవారు జామున ఇంటికి వచ్చే క్రమంలో కేపీహెచ్‌బీ ఏడో ఫేజ్ ఇందూఫార్చ్యూన్ దాటిన తర్వాత ఫుట్‌పాత్‌పై ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టాడు.

సమాచారం అందుకున్న మృతుడి సోదరుడు ఎండ ప్రదీప్ సంఘటనా స్థలానికి చేరుకొని చూడగా అప్పటికే తల, ఛాతిపై తీవ్ర గాయాలై రక్తస్రావమై మృతి చెందినట్లు గుర్తించాడు. మృతిడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రంథాలయ అభ్యున్నతికి కృషి చేస్తా

- బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి

దుండిగల్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎన్నికైన బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు నర్సారెడ్డి భూపతిరెడ్డిని, అలాగే కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థను పటిష్టపరుస్తూ, వాటి అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు.

ఐటీఎఫ్ టెన్నిస్ రన్నరప్ లక్ష్మిశ్రీ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఐటీఎఫ్ వరల్డ్ టెన్నిస్ టూర్ జూనియర్ కేటగిరీలో హైదరాబాద్ అమ్మాయి దండు లక్ష్మిశ్రీ జోడీ రన్నరప్‌గా నిలిచింది. నైరోబిలో జరిగిన ఈ పోటీల్లో సెమీఫైనల్స్‌లో లక్ష్మిశ్రీ-ఐశ్వర్య జాదవ్ ద్వయం 4-1, 4-1తో నైనిక-ఇషి మహేశ్వరిపై నెగ్గి, ఫైనల్లో ప్రవేశించింది. వర్షం కారణంగా ఫైనల్ రద్దు కావడంతో టోర్నీలోని ఇతర మ్యాచ్‌ల ప్రదర్శన ఆధారంగా లక్ష్మిశ్రీ జోడీకి రన్నరప్ టైటిల్‌ను ప్రదానం చేశారు.


పతకంతో లక్ష్మిశ్రీ